# కృష్ణతత్త్వము



'సరసకవి', 'పండితరత్న' చావలి ఆంజనేయమూర్తి

# కృష్ణతత్త్వము

**రచన**

**చావలి ఆంజనేయమూర్తి**

# శ్రీ కృష్ణతత్త్వము



ఈ గ్రంథం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో ముద్రింపబడినది.

ఈ గ్రంథ ముద్రణానంతరం వచ్చేవిమర్శలకు చట్టరీత్యా తీసుకొనేచర్యలకు గ్రంథకర్తగా నాదే బాధ్యత

రచయిత : **చావలి ఆంజనేయమూర్తి** ఎం.ఎ.

# కృష్ణతత్త్వము

అన్ని హక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ : మార్చి 2011

కాపీలు : 1000

ప్రతులకు

సిహెచ్. ఆంజనేయమూర్తి

2వ అంతస్తు 1 సూర్య ఎన్‌క్లేవ్

రామాలయం ఎదుట

విశాలాక్షి నగర్

విశాఖపట్నం - 530 043

సెల్ : 94411 70455, 0891- 2795930

ముద్రణ : **శ్రీ లక్ష్మి ఆఫ్ సెట్ ప్రింటర్ అండ్ బైండర్స్**

బి ఎస్ ఎన్ ఎల్ భవన్ ఎదురు,

లైన్స్‌క్లబ్ రోడ్డు

చుట్టగుంట, విజయవాడ.

సెల్ : 9491044292

ఆచార్య బేతవోలు రామబ్రహ్మం
తెలుగుశాఖ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
హైదరాబాద్ -46, సెల్ 9848169769

# సఫలం

వాసుదేవతత్త్వం ఒక పట్టాన పట్టుబడేది కాదు. పట్టుబడితే చివరిదాకా విడిచిపెట్టేది కాదు. 'వాసుదేవ... వాసుదేవ' అని స్మరిస్తూ, ఒకప్పుడు ఆంధ్రదేశాన్ని భక్తిడోలల్లో ఉర్రూతలూగించిన లక్ష్మణయతీంద్రుల పుణ్యమా అని నాకూ ఈ తత్త్వం కొద్దోగొప్పో పట్టిందేమోననిపిస్తూ ఉంటుంది. వారి పూర్వాశ్రమంలో వారితో నాకు లభించిన శిష్య సాంగత్యమే అందుకు కారణం. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే - మనసుని అందాల బృందావనం చేసి అందులో శ్రీకృష్ణుని నిలుపుకుంటే - ఆయన

ఊరికే ఉంటాడా! అసలే చిలిపి కృష్ణుడు. ప్రతిభ వికసించి, వ్యుత్పత్త్యభ్యాసాలు సహకరించేవరకూ... ఏ పద్య కృష్ణుడుగానో, గద్య కృష్ణుడుగానో బయటకు వచ్చేంత వరకూ ఊపిరితీసుకోనివ్వడు. చేసే పనినీ, చూసే చూపునీ... స్మృతినీ ధృతినీ... అన్నింటినీ వశం చేసుకొనే మోహనమూర్తి శ్రీకృష్ణ పరమాత్మ.

శ్రీమన్నారాయణుని అవతార విభూతులన్నింటిలో కృష్ణావతారమే పరిపూర్ణం. రాముడిలోని ఉత్తమ నాయకత్వ గుణాలను చూసి లోకం దేవుడని కొనియాడింది. రామావతారం తరువాత కృష్ణావతారం. ఈ అవతారం ఆ దైవలక్షణాలను నిరూపించింది. సమగ్రమైన ఐశ్వర్యం, ధర్మం, కీర్తి, సంపద, వైరాగ్యం, మోక్షమనే ఆరు లక్షణాలకీ నిలయుడైన వాడే భగవంతుడు. ఈ

భగవల్లక్షణాలకు లక్ష్యభూతుడు కృష్ణుడే. అందుకే ఈ అవతారం పరిపూర్ణమయ్యింది. అందుకే ఎందరెందరో కృష్ణతత్త్వాన్ని అన్వేషించారు. తెలుగులో ఎక్కిరాల వారు, ధారారామనాథశాస్త్రి గారు కృష్ణతత్త్వాన్ని సోపపత్తికంగా నిరూపణ చేశారు. ఎవరు ఎన్నివిధాలుగా అన్వేషించినప్పటికీ కృష్ణకథ అంత గంభీర సుందరమైనది. అది మధురాధిపతి కథ కాబట్టి మధురాతిమధురం. ఆలోచనామృతం. ఎంత భక్త్యావేశంతో దూకితే కృష్ణజలధిని అంత లోతుగా స్పృశించగలుగుతాం. తలచినకొద్దీ... తరచిన కొద్దీ... ఒక కొత్త భావన... ఒక ఆధ్యాత్మిక స్ఫూర్తి అందుతూనే ఉంటుంది. ఈ తత్త్వం పట్టుబడాలంటే పురాకృత శుభాధిక్యమేదో జన్మలవెంట అంటుకొని రావాలి. అలా వెంట తెచ్చుకొన్న సంస్కారం పండిన

నిండైన భక్తులు చావలి ఆంజనేయమూర్తి. "భక్తిరేవైనం గమయతి, భక్తి రేవైనం దర్శయతి, భక్తివశః పురుష" అన్నట్లుగా శ్రీకృష్ణుడి భక్తితో వశం చేసుకొని గ్రంథముఖంగా ఇప్పుడు ముందుకు వస్తున్నారు. స్వతస్సిద్ధమైన సంస్కారం, దానికితోడు పుష్కలమైన కృష్ణభక్తీ, చిన్ననాటి నుంచీ ఇష్టంకొద్దీ చదువుకున్న సాహిత్య జ్ఞానం ఒకచోట చేరటానికి ఈ పుస్తకమే ఒక వేదిక.

విషయ సంకలనం విజ్ఞానమా? అంటే కాదు. 'ఇటుక ఆమ' వేరు. ఇల్లువేరు. ఒకదానిపై ఒకటి పేర్చినంత మాత్రం చేత 'ఆమ' ఇల్లు కాలేదు. అస్థిపంజరం దేహమూకాదు. పత్తి పోగుల్ని పోగులు పోగులుగా ఒకచోట పోయటానికీ, బట్ట నేయటానికీ ఎంతో తేడా ఉంది.

ఆంజనేయమూర్తిగారు చేసింది అదే. ప్రతి శోధనలోనూ కొత్తగా ఏదేదో చెప్పాలనేం లేదు. కొత్తగా చెప్పటం కోసం పాతదాన్నే తిప్పి చెప్పటమూ మనకి కొత్తేం కాదు. అసలు 'కొత్తగా చెప్పటం' అనేదే పెద్ద ప్రశ్న? అంతా లోకంలో ఉన్నదే. ఉన్నదాన్ని మళ్ళీచెప్పటమే కొత్తదనం. అలా చెప్తున్నప్పుడు పైకి కనిపించే అక్షరాల ముఖాలను కాదు. లోపలి 'కవి హృదయం' చూడాలి. అందులో నిబద్ధత, లక్ష్యం వగైరాలు ఉంటే తత్కర్త కృతిసాఫల్యం పొందినట్లే. ఆంజనేయమూర్తి గారు ఇలా ఈ రచనలో 'సాఫల్యం' లోనికి అడుగుపెట్టారనటానికి నాదీ భరోసా. అందుకే వారికి స్వాగతం. చదువబోతున్న మీకు సుస్వాగతం.

ఇక ఈ రచన గురించి చెప్పాలంటే - పైన చెప్పినట్లుగా ఇది కేవలం 'విషయ సంకలనం'

అనుకుంటే పొరపాటు. కృష్ణతత్త్వానికి సంబంధించి విశేష జ్ఞానాన్ని ఒక చోట సంగ్రహ సుందరంగా అందించాలనే సదాశయం వీరిది. అది మెచ్చుకోదగ్గది. అయితే వీరు ఈ పనికే 'పరిమితి' విధించుకొని కూర్చోలేదు. కృష్ణనామాలకు అక్కడక్కడా వ్యుత్పత్తులూ చెప్పారు. ఉపపత్తుల జోలికి అస్సలు పోకుండా వేదపురాణేతి హాసాల నుంచి శ్లోకాలను చూపుతూ కృష్ణ పారమ్యాన్ని నిరూపించారు. భక్తిపరిపూర్ణ చిత్తులకి ప్రమాణాలు అప్రధానాలు కదా! వీరికి బాగా అభినివేశం ఉన్న పురాణం భాగవతం. సంస్కృతాంధ్ర భాగవతాలపై వీరు తులనాత్మక పరిశీలన చేశారు. అక్కడక్కడా ఆ ఫలాన్ని అందించారు. ఇది పరిశోధకులకు నచ్చే అంశం. ఒక వైపు చక్కగా కథ నడుపుతూ మధ్యమధ్యలో ఒక

అడుగు తాత్త్విక అంశాలవైపు వేస్తూ... మళ్ళీ కథలోకి వస్తూ... ఒక విలక్షణ కథన శిల్పాన్ని వీరు దీనిలో ప్రదర్శించారు. ఇది విమర్శకులు మెచ్చే అంశం. 'మిశ్రభాష'ను యథేచ్ఛగా వాడుకున్నారు. అటు గ్రాంథిక ప్రియుల్నీ... ఇటు వ్యావహారిక భాషావాదుల్నీ... ఉభయతారకంగా మెప్పించాలని ప్రయత్నం చేశారు. విశ్వనాథ, కరుణశ్రీ వంటి కవుల పద్యాలనూ స్పృశించి ఆధునిక సాహిత్య ప్రియుల్నీ ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. 'అష్టాక్షరి'ని స్ఫురింపజేసేలా 8 భాగాలలో కృష్ణకథామృతాన్ని భక్తులకు పానయోగ్యంగా అందిస్తూ, అనుపానంగా తాత్త్విక విషయాలను సరళంగా చెప్పారు. విషయం చదువుతుంటే రాసినట్లుకాక, చెప్తున్నట్లుంటుంది. ఇది పురాణ శ్రోతలను ఆకట్టుకొనే కనికట్టు.

ఇలా ఆబాల గోపాలాన్ని సముద్ధరించాలన్న లక్ష్యంతో విభిన్న వ్యక్తులను అధికారులుగా చేసి కృష్ణతత్త్వాన్ని బోధించాలన్న లక్ష్యం వీరిది. ఆ లక్ష్యంలో జగద్ధిత కాంక్ష ఉంది. శక్తివంచనలేని కృషీ ఉంది. వీరి కృషిని ఘటనాఘటన సమర్థుడు,యోగీశ్వరుడు అయిన కృష్ణపరమాత్మ సఫలం చేయాలని కోరుతున్నాను. తప్పక వీరి కృషి ఫలిస్తుంది. "అంతకాలేచమామేవ స్మరన్ ముక్త్వాకలేవరం, యః ప్రయాతి సమద్భావం యాతి నాస్త్యత్ర సంశయః" అని ప్రకటించిన మహానుభావుడు వీరి కృషి ద్విగుణీకృతం అయ్యేలా ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ... సెలవ్...

**-బేతవోలు రామబ్రహ్మం**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1242**

* * *

**Read other books of Chavali Anjaneya Murthy@**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Chavali+Anjaneya+Murthy&id=436**